హైదరాబాద్
21-9-2023
సంపుటి:08
సంచిక: 360
పేజీలు: 4
వెల: రూ.5/-
CEO & Editor : G. PRUDHVIRAJ

RNI NO: TELTEL/2016/73311
www.samasamajam.in

సమ సమాజం
SAMA SAMAJAM TELUGU DAILY
తెలుగు దిన పత్రిక

❍ Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

మహిళా బిల్లుకు జై

'నారీశక్తి వందన్ అధినియమ్'కు లోక్‌సభ ఆమోదం

బిల్లుకు అనుకూలంగా 454, వ్యతిరేకంగా 2 ఓట్లు

పార్టీలకు అతీతంగా దాదాపు ఏకగీవ్రంగా మద్దతు

దిగువ సభలో బిల్లుపై 8 గంటలపాటు సుదీర్ఘ చర్చ

అనంతరం మాన్యువల్ విధానంలో ఓటింగ్

బిల్లును వ్యతిరేకించిన ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్

ఇక రాజ్యసభ ముందుకు మహిళా రిజర్వేషన్ బిల్లు

ఎగువ సభలో నేడే చర్చ, ఓటింగ్.. ఆమోదం లాంఛనమే

న్యూఢిల్లీ: లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చరిత్రాత్మక మహిళా రిజర్వేషన్ బిల్లును లోక్‌సభ దాదాపు ఏకగ్రీవంగా ఆమోదించింది. రాజ్యాంగ సవరణ బిల్లుకు సంబంధించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 368(2) ప్రకారం ఈ బిల్లు ఆమోదం పొందింది. దీనిప్రకారం సభలోని మొత్తం సభ్యుల్లో మూడింట రెండొంతుల మంది మద్దతు తెలపాల్సి ఉంటుంది. పార్టీలకు అతీతంగా సభ్యులు బిల్లుకు జై కొట్టారు. పార్లమెంట్ నూతన భవనంలో ఆమోదం పొందిన మొట్టమొదటి బిల్లు ఇదే కావడం విశేషం. 'నారీశక్తి వందన్ అధినియమ్' పేరిట కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ ఈ నెల 19న లోక్‌సభలో ప్రవేశపెట్టిన 'రాజ్యాంగ(128వ సవరణ) బిల్లు%--%2023'పై బుధవారం దాదాపు 8 గంటలపాటు సుదీర్ఘంగా చర్చ జరిగింది. కేంద్ర మంత్రి అమిత్ షా, కాంగ్రెస్ ఎంపీ సోనియా గాంధీ సహా వివిధ పార్టీలకు చెందిన దాదాపు 60 మంది సభ్యులు మాట్లాడారు. కొందరు బిల్లుకు మద్దతుగా ప్రసంగించారు. మరికొందరు మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళా కోటా గురించి ప్రశ్నించారు. ఈ రిజర్వేషన్లను వెంటనే అమల్లోకి తీసుకురావాలన్న డిమాండ్లు సైతం వినిపించాయి. చర్చ అనంతరం స్పీకర్ ఓం బిర్లా ఓటింగ్ నిర్వహించారు. బిల్లుకు అనుకూలంగా 454 మంది సభ్యులు ఓటు వేయగా, ఇద్దరు ఎంపీలు వ్యతిరేకంగా ఓటేశారు. ఓటింగ్ ప్రక్రియలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును గురువారం రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. చర్చ అనంతరం

2లో

నేటి నుంచి 'అసెంబ్లీ'

ఉదయం 9 గంటలకు శాసనసభ, 10 గంటలకు శాసనమండలి ప్రారంభం

తొలుత ప్రశ్నోత్తరాలు.. తర్వాత సభా వ్యవహారాల సలహా కమిటీ సమావేశం

ఈ భేటీలో సమావేశాలు జరిగే రోజులు, అజెండా ఖరారు.. పలు కీలక బిల్లులను ఆమోదించనున్న ఉభయ సభలు

సమావేశాలు సజావుగా సాగేందుకు పటిష్ట బందోబస్తు

ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ
ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY

అమరావతి: రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సమావేశాలు గురువారం ప్రారంభం కానున్నాయి. శాసనసభ సమావేశాలు ఉదయం 9 గంటలకు, మండలి సమావేశాలు 10 గంటలకు ప్రశ్నోత్తరాలతో ప్రారంభం కానున్నాయి. అనంతరం శాసన సభా వ్యవహారాల సలహా కమిటీ సమావేశం కానుంది. సభ ఎన్ని రోజులు నిర్వహించాలి.. ఏ అంశాలపై చర్చించాలనే దానిపై ఈ సమావేశంలో అజెండా ఖరారు కానుంది. రాష్ట్ర ప్రభుత్వం పలు కీలక బిల్లులను ఈ సమావేశాల్లో ఆమోదించనుంది. సమావేశాలు సజావుగా సాగేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసింది. అసెంబ్లీ, మండలి సమావేశాల నేపథ్యంలో బుధవారం శాసనసభ కమిటీ హాల్‌లో శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేను రాజు, శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం ఉన్నతాధికారులతో సమావేశమై బందోబస్తు, ఇతర ఏర్పాట్లుపై సమీక్ష నిర్వహించారు. పటిష్టమైన పోలీస్, మార్షల్ బందోబస్తు ఏర్పాట్లు చేయాలని

2లో

సీమెన్స్ చెప్పిన సత్యం!

2021లోనే జగన్ సర్కారుకు సీమెన్స్ లేఖ

స్కిల్ ప్రాజెక్టులో టెక్నాలజీ పార్ట్‌నర్ మేమే

మాకు రూ.56.94 కోట్లు అందాయి

2018 వరకు డిజైన్‌టెక్‌తో కలిసే ప్రాజెక్టులు

సూటిగా, స్పష్టంగా చెప్పిన 'సీమెన్స్'

కానీ... ఒప్పందమే లేదని రోతపత్రిక రాతలు

2లో

బిల్లును తిరస్కరిస్తున్నా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20: మహిళా రిజర్వేషన్ బిల్లును ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ తిరస్కరించారు. ముస్లిం, ఓబీసీ మహిళల కోటాను చేర్చకపోవడంతో ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నామని ప్రకటించారు. మహిళా బిల్లుపై లోక్‌సభలో బుధవారం జరిగిన చర్చలో ఒవైసీ ఈ మేరకు మాట్లాడారు. "ఈ బిల్లును నేను వ్యతిరేకిస్తున్నా. సభలో అత్యల్ప సంఖ్యలో ఉన్న ఓబీసీ, ముస్లిం మహిళల కోటా అంశాన్ని బిల్లులో ఎందుకు ప్రస్తావించలేదు" అని ఒవైసీ ప్రశ్నించారు. దేశ జనాభాలో ముస్లిం మహిళలు 7% ఉన్నప్పటికీ లోక్‌సభలో వారి ప్రాతినిధ్యం కేవలం 0.7% మాత్రమే ఉందని అందరికీ తెలుసునన్నారు. హిందూ వర్ణ వ్యవస్థలోని నాలుగు వర్ణాలకు చెందిన మహిళల ప్రాతినిధ్యాన్ని లోక్‌సభలో పెంచాలని మోదీ ప్రభుత్వం చూస్తోందని ఆరోపించారు.

విజయదశమి నుంచి విశాఖ కేంద్రంగా రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన

కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ ముసాయిదా బిల్లుకు కేబినేట్ ఆమోదం.

ఏపీ వైద్య విధాన పరిషత్ సవరణ బిల్లును ఆమోదించిన కేబినేట్

కేబినేట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించిన మంత్రి చెల్లుబోయిన

విజయదశమి నుంచి విశాఖ నుంచి పరిపాలన సాగించేందుకు కేబినేట్ నిర్ణయించినట్లు మంత్రి చెల్లబోయిన వేణు గోపాలకృష్ణ తెలిపారు. విశాఖకు కార్యాలయాల తరలింపుకు కేబినేట్ ఆమోదం తెలిపిందని, విశాఖలో కార్యాలయాల ఎంపికపై కమిటీని నియమించాలని సీఎం జగన్ ఆదేశించినట్లు వివరించారు. సీఎం జగన్ అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో బుధవారం నాడు కేబినేట్ భేటీ జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక బిల్లులకు కేబినేట్ ఆమోద ముద్ర వేసింది. కేబినేట్ నిర్ణయాలను సచివాలయ పబ్లిసిటీ సెల్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి చెల్లుబోయిన వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విశాఖలో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు ప్రభుత్వ కమిటీ సూచనల మేరకు నిర్ణయం తీసుకుంటారని వివరించారు. ఈ భేటీలో కీలకంగా ప్రభుత్వ ఉద్యోగులకు జీపీఎస్ అమలు చేసే బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. ఉద్యోగి రిటైర్డ్ అయిన సమయానికి ఇంటి స్థలం లేనివారికి కచ్చితంగా ఇంటి స్థలం ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతగా ఉండాలని నిర్ణయించినట్లు మంత్రి పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ తర్వాత కూడా ఉద్యోగులు, వారి పిల్లలు కూడా ఆరోగ్య శ్రీ కింద అందరూ కవర్ అయ్యేలా చర్యలు తీసుకునేందుకు కేబినేట్ అంగీకరించిందన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల పిల్లలకు కూడా ఫీజు రియింబర్స్ మెంట్ కింద ప్రయోజనాలు అందేలా చూసేలా నిర్ణయం తీసుకుందన్నారు.

విద్యార్థుల కోసం ఐబీ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూ

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఐబీ విద్యావిధానాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఐబీ సంస్థతో ఒప్పందం

నిప్పుతో చెలగాటం!

కెనడా ప్రధాని ట్రూడోపై అమెరికా నిపుణుల ఆగ్రహం

నిజ్జర్ హత్యను భారత్‌కు ముడిపెడతారా?

ఇందులో భాగం కావొద్దని బైడెన్‌కు హితవు

భారత్‌కు వ్యతిరేకంగా మాట్లాడాలని..

గతంలోనే అమెరికాపై కెనడా ఒత్తిడి!

నిజ్జర్ హత్యపై నిందించాలని కోరిన వైనం

తోసిపుచ్చిన బైడెన్ యంత్రాంగం

ప్రధాని మోదీతో మంత్రి జైశంకర్ భేటీ

కెనడాలో అప్రమత్తంగా ఉండండి

భారతీయులకు కేంద్రం హెచ్చరిక

2లో

వాషింగ్టన్/న్యూఢిల్లీ, సెప్టెంబరు 20: భారత్‌తో తలపడడం ద్వారా కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో నిప్పుతో చెలగాటమాడుతున్నారని అమెరికా భద్రతా నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కెనడా గడ్డమీద కెనడా పౌరుడిని హత్య చేసిన ఘటనలో ఒక విదేశీ ప్రభుత్వానికి ప్రమేయం ఉండడం తమ దేశ సార్వభౌమాధికారానికే

జాంబియా దేశంలో డ్రిల్లింగ్ కంపెనీస్ ఆధ్వర్యంలో

వినాయక చవితి ఉత్సవాలు

కుటుంబ సమేతంగా గణనాథుడికి ప్రత్యేక పూజాలు

ఆఫ్రికా ఖండంలోని జాంబియా దేశ రాజధాని లుసాకా సిటీలో మన తెలంగాణ వాసులు ఘనంగా రెండోవ సంవత్సరం వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ ఉత్సవాలు జాంబియా డ్రిల్లింగ్ కంపెనీస్, లుసాకా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. కుటుంబ సమేతంగా కలిసి భక్తి శ్రద్ధలతో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జాంబియా, సెప్టెంబర్ 20 (సమ సమాజం): జాంబియా దేశ రాజధాని లుసాకా నగరంలో డ్రిల్లింగ్ కంపెనీస్ యాజమాన్యాల ఆధ్వరంలో వినాయక చవితి ఉత్సవాలు జరుపుకుంటున్నారు. గత సంవత్సరం నుంచి లుసాకా నగరంలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని కమిటి సభ్యులు పేర్కొన్నారు. బుధవారం నిర్వహించిన వినాయక పూజా కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. డ్రిల్లింగ్ కంపెనీస్ కమిటీ సభ్యులు బద్ధం సురేష్ మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి గణేష్ ఉత్సవాలను జాంబీయా దేశంలో నిర్వహిస్తున్నామని అన్నారు. లుసాకాలో గణేష్ ఉత్సవాలను నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బద్ధం సురేష్‌రెడ్డి, బద్ధం సుష్మిత, బేబి బద్ధం బృహతి, మండిల్ల రవింధర్‌రెడ్డి, మండిల్ల మానస, బేబి మండిల్ల షన్వితారెడ్డి, అలుగువెల్లి సుధీర్‌రెడ్డి, అలుగువెల్లి ప్రనిత, అలుగువెల్లి అక్షిత్‌రెడ్డి, అలుగువెల్లి అర్చిత్‌రెడ్డి, బూజల వెంకటేశ్వర్‌రెడ్డి, బూజల హేమారెడ్డి పాల్గొన్నారు.

సీమెన్స్ చెప్పిన సత్యం!

బురద చల్లడమే లక్ష్యం! వేధించడమే ధ్యేయం! ఇందుకోసం ఎన్ని అబద్ధాలైనా ఆడతారు! తప్పుడు కేసులు పెడతారు! 'స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో అవినీతి జరిగిందని, అక్రమాలు పొంగిపొర్లాయని జగన్ 'రోతపత్రిక', ప్రభుత్వ పెద్దలు చేస్తున్నదంతా గోబెల్స్ ప్రచారమే అని విస్పష్టంగా తేలిపోయింది. 'స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుతో మాకు సంబంధమేలేదు. మా పేరు వాడుకుని మోసంచేశారు' అని సీమెన్స్ సంస్థ ఈ-మెయిల్ పంపిందని జగన్ పత్రిక ఒక కథనాన్ని వండి వార్చింది. కానీ... ఇదే సీమెన్స్, జగన్ ప్రభుత్వానికే 2021లో ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను పూసగుచ్చినట్లు వివరించింది. అప్పుడు స్కిల్ ప్రాజెక్టుపై కేసు లేదు. దీంతో... ప్రభుత్వంతో స్వేచ్ఛగా సమాచారం పంచుకుంది. తమకు అందిన సొమ్ము, త్రైపాక్షిక ఒప్పందాలు, ఖర్చులు, ఇతర వివరాలతో సీమెన్స్ ఇండియా, సీమెన్స్ ఇంటర్నేషనల్ నుంచి లేఖలు అందాయి. అయినా సరే... 'సీమెన్స్ పేరుతో మోసం చేశారు' అని చెప్పడం ప్రభుత్వ పెద్దలకు, రోత పత్రికకే చెల్లింది. జగన్ అధికారంలోకి వచ్చిన క్షణం నుంచే... చంద్రబాబుపై గురి పెట్టారు. స్కిల్ ప్రాజెక్టుపై ఎలాగోలా, ఏదో ఒక కేసు పెట్టాలనే ఉద్దేశంతో... 2021 ఏప్రిల్‌లో ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎసఎసడీసీ) సీమెన్స్ ఇండస్ట్రీ సాఫ్ట్‌వేర్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్‌కు లేఖ రాసి పలు అంశాలపై స్పష్టత ఇవ్వాలని కోరింది. దీనిపై జూన్ 7వ తేదీన సీమెన్స్ స్పందించింది. ప్రాజెక్టుకు సంబంధించి ఏపీఎసఎసడీసీ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చింది. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుపై సీమెన్స్ స్పందించే నాటికి అంటే, 2021 జూన్ 7 నాటికి ఎలాంటి కేసూ నమోదు కాలేదు. అప్పటికి ఎవ్వరికీ ఎలాంటి భయాలు లేవు. ఆ సమయంలో ఒప్పందం గురించి, ఇతర అంశాల గురించి సీమెన్స్ ఇండస్ట్రీ సాఫ్ట్‌వేర్ కంపెనీ సవివరంగా తెలిపింది. అదే ఏడాది డిసెంబరు 9న స్కిల్‌లో అవినీతి జరిగిందంటూ సీఐడీ కేసు న మోదు చేసింది. ఆ తర్వాత అదే కంపెనీ గత ఏడాది ఫిబ్రవరి 3వ తేదీన స్కిల్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ, సీఈఓ రాసిన మరో లేఖకు సమాధానం ఇచ్చింది. అందులో ఒప్పందం గురించి ప్రస్తావించేందుకు సీమెన్స్ ఇండస్ట్రీ ఇండియా కాస్త తడబడింది. సుమన్‌బోస్ 2018 మార్చి 26 వరకు సీమెన్స్ ఇండస్ట్రీ సాఫ్ట్‌వేర్‌లో పనిచేశారని, ఆ తర్వాత ఆయన రాజీనామా చేశారని తెలిపింది. 2018 ఆగస్టు 2 తర్వాత డిజైన్‌టెక్‌తో వ్యాపార సంబంధాలను ఆపివేసినట్లు సీమెన్స్ పేర్కొంది, అయితే, అంతకు ముందే చేపట్టిన కొన్ని ప్రాజెక్టులను వాటి కాలపరిమితి పూర్తయ్యేవరకు ఉమ్మడిగానే నిర్వహించామని కంపెనీ తెలిపింది. శిక్షణకు ఉద్దేశించిన సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్‌ను గుజరాత్, జార?ండ్, కర్ణాటక రాష్ట్రాలకు ఏ రేటుకు సరఫరా చేశారనే వివరాలపై వ్యూహాత్మకంగా స్పందించింది. అవన్నీ వ్యాపార రహస్యాలని, బయటకు చెప్పలేమని తెలిపింది. ఇక్కడ ఓ విషయం స్పష్టమవుతోంది. సీమెన్స్ ఇండస్ట్రీ సాఫ్ట్‌వేర్‌కు 2018లోనే ఎండీ సుమన్ బోస్ రాజీనామా చేశారు. 2021 జూన్‌లో ఎండీగా ఉన్న అమిత్ సెహగల్ ప్రభుత్వం అడిగిన ప్రశ్నలకు జవాబు ఇచ్చారు. అన్ని రకాల ఒప్పందాలు, కొనుగోళ్ల గురించి స్వేచ్ఛగా స్పందించారు. సీఐడీ కేసు తెరమీదకు వచ్చాక ఇదే కంపెనీ స్పందనలో కాస్త భయం తొంగి చూసింది. సీమెన్స్‌ను కూడా బెదిరించి ఉంటారనే సందేహం తలెత్తుతోంది. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు గురించిన అన్ని అంశాలు తమ బాస్‌లు, వారి సూపర్ బాస్‌లకు తెలుసని, వారి ఆమోదంతోనే ముందడుగు వేశానని సుమన్ బోస్ తాజాగా స్పష్టం చేశారు. ఆ తర్వాత ఎండీ అయిన అమిత్ సెహగల్ రాసిన లేఖ కూడా ఇదే విషయాన్ని ధ్రువీకరిస్తోంది. కేసు నమోదయ్యాక తడబాటు కనిపించిందంటే... బెదిరింపులే కారణం కావొచ్చుననే అనుమానాలు తలెత్తుతున్నాయి.

మహిళా బిల్లుకు జై

(మొదటి పేజీ తరువాయి)

అదే రోజు ఓటింగ్ నిర్వహిస్తారు. ఎగువ సభలోనూ బిల్లు ఆమోదం పొందడం లాంఛనమే. అనంతరం రాష్ట్రపతి సంతకంతో మహిళా రిజర్వేషన్ బిల్లు చట్టరూపం దాల్చనుంది. జన గణన, నియోజకవర్గాల పునర్విభజన పూర్తయిన తర్వాత 2029 నుంచి అమల్లోకి రానున్నట్లు ప్రభుత్వం చెబుతోంది.

ఓటింగ్ జరిగిందిలా..

మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో రాజ్యాంగాన్ని సవరించాల్సి ఉండటంతో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా స్లిప్‌ల ద్వారా ఓటింగ్ నిర్వహించారు. మాన్యువల్ పద్ధతిలో ఓటింగ్ జరిగింది. ఎరుపు, ఆకుపచ్చ రంగు స్లిప్‌లను సభ్యులకు అందజేశారు. ఓటు ఎలా వేయాలో లోక్‌సభ సెక్రెటరీ జనరల్ వివరించారు. బిల్లుకు మద్దతు తెలిపితే ఆకుపచ్చ స్లిప్‌పై 'ఎస్' అని రాయాలని, వ్యతిరేకిస్తే ఎరుపు రంగు స్లిప్‌పై 'నో' అని రాయాలని చెప్పారు. ఆ ప్రకారమే ఓటింగ్ జరిగింది. బిల్లుకు మద్దతుగా 454 ఓట్లు, వ్యతిరేకంగా కేవలం 2 ఓట్లు వచ్చాయి. ఈ బిల్లును తాము వ్యతిరేకిస్తున్నామని లోక్‌సభలో జరిగిన చర్చ సందర్భంగా ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ప్రకటించారు. ఆ పార్టీకి లోక్‌సభలో ఓవైసీతోపాటు మరో ఎంపీ సయ్యద్ ఇంతియాజ్ జలీల్(ఔరంగాబాద్) ఉన్నారు. బిల్లుకు వ్యతిరేకంగా వారిద్దరూ ఓటేసినట్లు తెలుస్తోంది.

చాలా సంతోషంగా ఉంది: ప్రధాని మోదీ

మహిళా రిజర్వేషన్ బిల్లు లోక్‌సభలో భారీ మెజార్టీతో ఆమోదం పొందడం చాలా సంతోషంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా బిల్లుకు మద్దతు ఇచ్చిన ఎంపీలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు మోదీ 'ఎక్స్'లో పోస్టు చేశారు. నారీశక్తి వందన్ అధినియమ్ ఒక చరిత్రాత్మక చట్టం అవుతుందన్నారు. ఈ చట్టంతో మహిళా సాధికారతకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని, మన రాజకీయ వ్యవస్థలో మహిళామణుల భాగస్వామ్యం ఎన్నో రెట్లు పెరుగుతుందని ప్రధానమంత్రి తెలిపారు. ప్రస్తుతం రాజీవ్ గాంధీ కల సగమే నెరవేరింది. బిల్లు చట్టరూపం దాల్చాకే ఆయన కల నెరవేరుతుంది. నాదో ప్రశ్న. మహిళలు తమ రాజకీయ బాధ్యతలు నెరవేర్చుకునేందుకు గత 13 ఏళ్లుగా వేచిచూస్తున్నారు. ఇంకా మనం వాళ్లని రెండేళ్లు, నాలుగేళ్లు, ఆరేళ్లు, ఎనిమిదేళ్లు వేచి ఉండండని చెబుదామా? భారతీయ మహిళల పట్ల ఇలా ప్రవర్తించడం సముచితం కాదు. ఈ బిల్లు వెంటనే అమల్లోకి రావాల్సిందే. కుల గణన తర్వాత ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మహిళలకు రిజర్వేషన్లలో ప్రాతినిధ్యం దక్కాలి.

మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణం అమల్లోకి తేవాలన్న విపక్షాల డిమాండ్ సరికాదు. ఒకవేళ రాహుల్ ప్రాతినిధ్యం వహిస్తున్న వయనాడ్, అసదుద్దీన్ ఒవైసీ (మజ్లిస్ అధినేత) ప్రాతినిధ్యం వహిస్తున్న హైదరాబాద్ లోక్‌సభా స్థానాలు మహిళలకు రిజర్వ్ అయితే మా ప్రభుత్వం రాజకీయాలు చేస్తోందంటూ అందుకు మళ్లీ మోదీ సర్కారునే నిందిస్తారు. అందుకే నియోజకవర్గాల పునర్విభజనను సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి సారథ్యంలోని కమిషన్ పూర్తి పారదర్శకంగా చేపడుతుంది. రాబోయే సార్వత్రిక ఎన్నికల తర్వాత కేంద్రంలో వచ్చే నూతన ప్రభుత్వం వెంటనే జన గణన, నియోజకవర్గాల పునర్విభజన చేపడుతుంది. లోక్‌సభ, అసెంబ్లీల్లో మహిళలకు మూడో వంతు రిజర్వేషన్ల కలను సాకారం చేస్తుంది. ఎహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకిస్తున్నాం. ఈ బిల్లుతో అగ్ర వర్ణాల మహిళలకే మేలు జరుగుతుంది. పార్లమెంట్‌లో అతి తక్కువ ప్రాతినిధ్యం ఉన్న ఓబీసీ, మైనార్టీ మహిళలకు ఈ రిజర్వేషన్లలో ప్రత్యేకంగా కోటా కల్పించకపోవడం దారుణం.

నిప్పుతో చెలగాటం!

(మొదటి పేజీ తరువాయి)

భంగకరమని ట్రూడో సోమవారం వ్యాఖ్యానించడం.. ఆయన వ్యాఖ్యలను భారత్ తీవ్రం గా ఖండించడం.. రెండు దేశాలు పరస్పరం సీనియర్ దౌత్యవేత్తలను బహిష్కరించడం తెలిసిందే. ఈ పరిణామం పాశ్చాత్య దేశాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ బుధవారం పార్లమెంటు ప్రాంగణంలో ప్రధాని మోదీని కలిశారు. తాజా దౌత్య పరిణామాలపై చర్చించారు. ఇదే సమయంలో కెనడాలో ఉన్న, పర్యటించాలనుకుంటున్న భారతీయులు, విద్యార్థులంతా అప్రమత్తంగా ఉండాలని.. అక్కడి భద్రతాపరిస్థితులు దిగజారుతున్నాయని భారత విదేశాంగ శాఖ హెచ్చరిక జారీచేసింది. ఈ ఉద్రిక్త పరిణామాలతో ట్రూడో తీరుపై అమెరికా నిపుణులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. పాశ్చాత్య దేశాలకు ఆసియా-పసిఫిక్‌లో భారత్ అత్యంత వ్యూహాత్మక భాగస్వామి అని.. వేర్పాటువాద ఖలిస్థానీ నేత హర్‌దీపసింగ్ నిజ్జర్ హత్యను ఆ దేశంతో ముడిపెట్టడం సిగ్గుమాలిన చర్య అని, అనుమానించదగిన విషయమని అమెరికన్ ఎంటర్‌ప్రైజ్ ఇన్‌స్టిట్యూట్ సీనియర్ ఫెలో మైకేల్ రూబిన్ స్పష్టం చేశారు. హడ్సన్ ఇన్‌స్టిట్యూట్ థింక్ ట్యాంక్‌లో జరిగిన చర్చలో ఆయన పాల్గొన్నారు. దేశీయంగా రాజకీయ లబ్ధికోసం ట్రూడో చేస్తున్న పనుల్లో భాగం కావద్దని బైడెన్ యంత్రాంగానికి సూచించారు. ఖలిస్థానీ ఉద్యమాన్ని స్వలాభానికి ఉపయోగించుకుంటున్న శక్తులు చెప్పినట్టల్లా ట్రూడో ఆడుతున్నారని తెలిపారు. నిషిద్ధ ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ నేత నిజ్జర్ హత్య గురించి బహిరంగంగా మాట్లాడిన ట్రూడో.. అదే కెనడాలో పాకిస్థాన్ సహకారంతో జరిగిన బలూచిస్థాన్ నేత కరీమా బలూచ్ హత్యను మాత్రం పోలీసులకు సంబంధించిన అంశమని అనడం దారుణమని చెప్పారు. రాజకీయ లబ్ధి కోసం కాకపోతే ఇలాంటి వైఖరిని ట్రూడో ఎందుకు అనుసరిస్తున్నారని నిలదీశారు. అమెరికా, కెనడాల్లోని రాజకీయ నేతలు నిప్పుతో చెలగాటమాడుతున్నారని.. వారు మరింత బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. కొన్ని బయటి శక్తులు ఖలిస్థానీ ఉద్యమాన్ని పునరుజ్జీవింపజేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు స్పష్టమవుతోందన్నారు. ఇలాంటి యత్నాలకు అమెరికా మద్దతివ్వరాదని స్పష్టం చేశారు.

జి-20కి ముందే..!

భారత్‌పై విషప్రచారానికి ట్రూడో జి-20 సదస్సుకు ముందే ప్రయత్నించినట్లు వెలుగులోకి వచ్చింది. 'ఫైవ్ ఐ' దేశాల (అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, యూకే, న్యూజిలాండ్) అధికారులు అంతర్గత చర్చ లు జరిపిన తరుణంలో.. నిజ్జర్ హత్యపై ఇండియాను నిందించాలని కెనడా అధికారులు కోరగా.. ఆయా దేశాల యంత్రాంగాలు నిర్ద్వంద్వంగా తోసిపుచ్చాయని 'వాషింగ్టన్ పోస్ట్' పత్రిక పేర్కొంది. ఢిల్లీలో జి-20 కూటమి భేటీని ప్రధాని మోదీ ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్నారని.. ఈ పరిస్థితుల్లో మిత్రదేశమైన భారత్‌ను ఇందులోకి లాగడం తగదని అమెరికా యంత్రాంగం హితవు పలికినట్లు తెలిపింది. జి-20 భేటీలో ట్రూడోతో ద్వైపాక్షిక భేటీకి మోదీ నిరాకరించడం.. కూటమిలోని మిగతా నేతలు సైతం ఆయనతో అంటీముట్టనట్లు వ్యవహరించడంతో కెనడాలో విపక్షాలు ఆయన అసమర్థతను తూర్పారబట్టాయి. దీని నుంచి బయటపడేందుకే భారత్‌కు వ్యతిరేకంగా ట్రూడో మా ట్లాడుతున్నారని అమెరికా, భారత్ రాజకీయ వర్గాలు అంటున్నాయి.

కెనడాలో జరభద్రం!

కెనడాలో భారత వ్యతిరేక కార్యకలాపాలు, రాజకీయ విద్వేష నేరాలు, హింసాత్మక చర్యలు పెచ్చరిల్లుతున్నాయని విదేశాంగ ప్రతినిధి అరిందమ్ బాగ్చీ 'ఎక్స్'లో పేర్కొన్నారు. అందుచేత అక్కడ ఉంటున్న భారత పౌరులు, విద్యార్థులు అత్యంత జాగరూకతతో వ్యవహరించాలని బుధవారం హెచ్చరిక చేశారు. కాగా, కెనడాలో ఉంటున్న పంజాబీ సింగర్ శుభ్ భారత పర్యటన రద్దయింది. ఖలిస్థానీ ఉద్యమానికి మద్దతుగా ఆయన సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడంతో భారత్‌లో నిరసనలు వ్యక్తమయ్యాయి. దీంతో నిర్వాహకులు ఆయన ముంబై కచేరీని రద్దు చేశారు. కెనడాలోని హిందువులంతా స్వదేశానికి వెళ్లిపోవాలంటూ ఖలిస్థానీ ఉగ్రవాది బెదిరిస్తున్న వీడియో ఒకటి కలకలం రేపుతోంది. సిక్స్ ఫర్ జస్టిస్ (ఎస్ఎఫజే) అధినేత గురుపత్వాంత్ సింగ్ పన్నూన్ ఈ వీడియోలో కనిపించారు. ఖలిస్థానీ సంస్థ అయిన ఎస్ఎఫజేపై భారత్‌లో నిషేధం ఉంది. 'కెనడాలోని భారత సంతతి హిందువులారా! కెనడా రాజ్యాంగాన్ని, కెనడాతో అనుబంధాన్ని మీరు తిరస్కరిస్తున్నారు.

ఉద్యోగులకు ఐఆర్, పీఆర్సీ!

హైదరాబాద్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల వేళ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సర్కారు శుభవార్త చెబుతుందా? త్వరలో వేతన సవరణ సంఘాన్ని(పీఆర్సీ) ఏర్పాటు చేసే అవకాశాలున్నాయా? మధ్యంతర భృతి(ఐఆర్), పెండింగ్‌లో ఉన్న మూడు కరువు భత్యాల్లో(డీఏ) ఒకదాన్ని విడుదల చేసే అవకాశాలున్నాయా? ఈ ప్రశ్నలకు ప్రభుత్వంలోని విశ్వసనీయవర్గాలు ఔననే చెబుతున్నాయి. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి, ఇతర అంశాలను చర్చించడానికి 29న క్యాబినెట్ సమావేశం జరగనుందని పేర్కొంటున్నాయి. నిజానికి ఉద్యోగుల పీఆర్సీపై చాలా కాలంగా చర్చ నడుస్తోంది. జూలై 1 నుంచే ఉద్యోగులకు వేతనాలు పెరగాలి. అంతకు ముందే పీఆర్సీని ఏర్పాటు చేసి, ఫిట్‌మెంట్‌పై సిఫారసులను చేయాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించాలి. మూడు నెలలు గడుస్తున్నా.. ఆ దిశలో అడుగులు ముందుకు పడలేదు. దీనిపై ఉద్యోగులు, ఉపాధ్యాయుల్లో ఆందోళన రేపుతున్న తరుణంలో ఇటీవలి వర్షాకాల సమావేశాల్లో సీఎం కేసీఆర్ పీఆర్సీ, ఐఆర్‌పై ఉద్యోగులకు భరోసా ఇచ్చారు. "మా ఉద్యోగులు చాలా చెమటోడుస్తున్నారు. ఉద్యోగులే కష్టపడి ఆదాయాన్ని తెచ్చి పెడుతున్నారు. అందుకే.. వారు తెచ్చే రెవెన్యూలో కొంత వాటా ఇస్తాం. దేశం ఆశ్చర్యపోయే విధంగా ఉద్యోగులకు పేస్కేళ్లు ఇస్తాం. ఐఆర్‌ను ప్రకటిస్తాం. పీఆర్సీని అపాయింట్ చేస్తాం" అని సీఎం కేసీఆర్ అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. కానీ, పీఆర్సీ ఏర్పాటు జరగలేదు. కనీసం ఐఆర్‌నైనా ప్రభుత్వం ప్రకటిస్తుందేమోనని ఉద్యోగులు ఎదురు చూస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. అక్టోబరు 10లోపు ఎన్నికల షెడ్యూలు వెలువడుతుందన్న సంకేతాలుండడంతో.. ఐఆర్‌ను ప్రకటించే అంశాన్ని పరిశీలిస్తోంది. అన్నీ అనుకూలిస్తే.. 29న జరిగే క్యాబినెట్ భేటీ ఉంటుందని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలనేదే ప్రధాన ఎజెండా కానుందని అధికారవర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. ఈ భేటీలో ఐఆర్‌పై కీలక ప్రకటన ఉంటుందని ఉద్యోగ, ఉపాధ్యాయవర్గాలు భావిస్తున్నాయి. ఉద్యోగ సంఘాలు ఇప్పటికే 22-30% ఐఆర్ డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వం మాత్రం ఆర్థిక పరిస్థితిని బేరీజు వేసుకుని, 10-20% ఇవ్వొచ్చని సమాచారం. విశ్రాంత ఐఏఎస్ అధికారులతో పీఆర్సీని క్యాబినెట్ ఆమోదించనున్నట్లు సమాచారం. పీఆర్సీలో వీకే అగర్వాల్, రాజేశ్వర్ తివారి, బీఆర్ మీనా, రాణి కుముదిని, బూసాని వెంకటేశ్వరరావు, నాగిరెడ్డి, శివశంకర్ వంటి విశ్రాంత ఐఏఎసలతోపాటు.. బీసీ సంక్షేమ సంఘం ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఉంటారని తెలుస్తోంది. ఐఆర్, పీఆర్సీపై స్పష్టమైన వైఖరితో సర్కారు ఉందని, వాటిపై నిర్ణయాలను ప్రకటించాకే ఎన్నికలకు వెళ్తుందనే వాదనలు వినిపిస్తున్నాయి.

అంగన్వాడి సంఘాలతో చర్చలు జరిపి మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ తొర్రూర్ సెక్టార్ అధ్యక్షురాలు గండి శైలజ

చెవుల్లో పువ్వులతో అంగన్వాడీల 10వ రోజు వినూత్న నిరసన

10వ రోజు
అంగన్వాడి ఉద్యోగుల నిరవధిక సమ్మె
11-09-2023 నుండి

తొర్రూరు సమ సమాజం:: అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ తో చర్చలు జరిపి మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తొర్రూరు సెక్టార్ అధ్యక్షురాలు గండి శైలజ డిమాండ్ చేశారు. బుధవారం అంగన్వాడీల 10వరోజు నిరవధిక సమ్మెలో భాగంగా చెవిలో పువ్వులతో వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గండి శైలజ మాట్లాడుతూ పది రోజుల నుండి సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం సరికాదని తక్షణమే అంగన్వాడీల జాయింట్ యాక్షన్ కమిటీతో చర్చలు జరిపి మా న్యాయమైన డిమాండ్లను నెరవేర్చి కనీస వేతన చట్టం జీవో ప్రకారం 26 వేల రూపాయల వేతనం అందజేయాలని, తెలంగాణ రాష్ట్ర సాధనలో అంగన్వాడీలు సమ్మె చేస్తూ అంగన్వాడీ కార్యాలయాలు బంద్ పెట్టి సమ్మెలో పాల్గొన్నప్పుడు లేని తప్పు మా సమస్యల పరిష్కారం కోసం మేము నిలవధిక సమ్మె చేస్తే తప్పు పట్టడం ఏమిటి అని ప్రశ్నించారు. అంగన్వాడీలకు అధిక పని భారం మోపుతూ ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా మేము సమ్మెలో ఉంటే ప్రజాప్రతినిధులు అధికారులు బెదిరింపులకు గురి చేయడం సరికాదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల జాయింట్ యాక్షన్ కమిటీ తో చర్చలు జరిపి మా డిమాండ్లను నెరవేర్చాలని అన్నారు. లేనియెడల సమ్మెను మరింత ఉదృతం చేసి నిరసనలతో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు సుకన్య, మంజుల, ఝాన్సీ, శైలజ, సరళ, లలిత, సాంబలక్ష్మి, పద్మారాణి, ప్రమీల, మనోదర, సైదాబీ, సురేఖ, సంధ్యారాణి, రాజేశ్వరి, యాకలక్ష్మి, రేణుక, రామనర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

భారత కమ్యూనిస్టు పార్టీ సరూర్నగర్ మండల శాఖ కార్యదర్శిల ఆధ్వర్యంలో సమావేశం.

భారత కమ్యూనిస్టు పార్టీ
CPI

ఎల్బీనగర్ సమ సమాజం:ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పాపయ్య, కమలమ్మ, శాఖా కార్యదర్శులు జిల్లెల్ల కృష్ణ, ఎండి మహబూబ్,మాట్లాడుతూ సరూర్నగర్ మండల సమితి మహాసభలు తేదీ 22 .12 .2022 నాడు సరూర్నగర్ మండల సమితి మహాసభలు అత్యంత విజయవంతంగా నిర్వహించడం జరిగింది.మండలంలో 1300 సభ్యత్వం .17 శాఖలు ఉండగా ప్రతినిధుల ఎందుకని మహాసభ జరపడం జరిగింది. ...ఈ మహాసభలో 28 మంది సభ్యులతో కౌన్సిల్ 14 మందితో కార్యవర్గం ఏర్పాటు చేసుకోవడం జరిగింది.అలాగే కామ్రేడ్ కే. చందు ను కార్యదర్శిగా ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అప్పటినుండి నిత్యం కేంద్ర కౌన్సిల్ రాష్ట్ర కౌన్సిల్ జిల్లా కౌన్సిల్ పిలుపులను విజయవంతం చేస్తూ ఐక్యంగా ఉంటూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుండగ మాకు తెలియకుండా నిబంధనలకు విరుద్ధంగా ఆకాశమత్తుగా తేదీ 1.9. 2023 నాడు సరూర్నగర్ మండలానికి కన్వీనర్ ను ప్రకటించడం పత్రికల్లో చూసి మేము ఆశ్చర్యానికి గురి అయ్యాము .కార్యదర్శి ఉండగా కౌన్సిల్ ఉండగా శాఖ కార్యదర్శి ఉండదా? ఎవరికి తెలియకుండా కొంతమంది వ్యక్తులు పై కమిటీ నాయకులు అంటూ అధికారాలన్నీ మాకే ఉన్నాయని వారికి ఇష్టం వచ్చినట్లు కన్వీనర్లు ప్రకటించడం జరిగింది. పార్టీ నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మండల కౌన్సిలింగ్ డిమాండ్ చేస్తున్నది. 1300 సభ్యత్వంతో జిల్లాలోనే రెండో స్థానంలో ఉన్న మండల కౌన్సిల్ రద్దు చేయడం సరైనది కాదు .మేము గత 20 ,30 సంవత్సరాల నుండి సిపిఐ పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తలుగా పనిచేస్తున్నాము. కానీ ఇంత ఘోరంగా ఎవరికి తెలియకుండా తమ ఇష్టానుసారం మండల కన్వీనర్ అలాగే నియోజకవర్గ కన్వీనర్ ప్రకటించుకోవడం సరైనది కాదు. ఇలా వ్యక్తిగత పోకడలతో పార్టీని నష్టం చేయడానికి సిద్ధమవుతున్నారు కానీ పార్టీ అభివృద్ధి కోసం పనిచేయకపోవడం దురదృష్టకరమని వారు అభిప్రాయపడ్డారు. మండలంలో అనేక ప్రజా సమస్యలు ఉన్నప్పటికిని వాటి గురించి ఆలోచించకుండా పార్టీకి నష్టం చేసి తమ స్వలాభం కోసం ఎన్నికల ముందు పార్టీని అడ్డుపెట్టుకొని లబ్ధి పొందడానికి ప్రయత్నం తప్ప మరేది కాదని వారన్నారు. 28 మందితో మండల కౌన్సిల్ ఉండగా కేవలం నలుగురిని పిలిచి పార్టీ నిబందనవలికి విరుద్ధంగా ప్రకటించుకున్నారు. అలాంటి ప్రకటించుకున్న కన్వీనర్ మాకు అవసరం లేదని శాఖ శాఖా కార్యదర్శులు కౌన్సిల్ సభ్యులు అన్నారు. భవిష్యత్తులో కౌన్సిల్ సమావేశం జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించి మా యొక్క అభిప్రాయాన్ని తెలియజేస్తామని వారన్నారు. ఇప్పటికైనా పై నాయకులు గుర్తించి వారు తమ ఇష్టానుసారం ప్రకటించుకున్న కన్వీనర్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చేయని యెడల 17 శాఖలు కలిపి పెద్ద ఎత్తున సమావేశపరిచి మీడియా ముందు జాతీయ నాయకులైన అజీజ్ పాషా ... సమక్షంలో మేమే ప్రకటించుకుంటామని వారన్నారు. ఈ కార్యక్రమంలో భూపేష్ గుప్తానగర్ కార్యదర్శి విజయ. ...నందనవనం కార్యదర్శి సైదాబీ, ...భాగ్యమ్మ,.... రమణమ్మ.... ఈశ్వరి,ఖాదర్బి, కిషన్, జోసెఫ్,శేకం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ నియోజకవర్గం బీటీ రోడ్ల వెడల్పుకు రెనివేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

సమ సమాజం: నల్గొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పట్టణం నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లే బిటి రహదారులను రెనివేషన్ మరియు రోడ్డు వెడల్పు కార్యక్రమాలకు. కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.ద గత కొన్ని సంవత్సరాలుగా వాహనదారులకు ప్రయాణికులకు చాలా ఇబ్బందికరంగా మారిన చంద్రగిరి విలాస్ నుండి బాదగూడ బిటి రోడ్డు రెన్యువేషన్ పనులను చంద్రగిరి విలాస్ వద్ద.. భూమి పూజ చేసి ప్రారంభించారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా 1.14 కోట్ల రూపాయల వ్యయం తో బీటి రోడ్డు బాధగూడెం వరకు పూర్తికానుంది నల్గొండ పట్టణం 7,వ వార్డు సాయి నగర్ నుండి, ముషంపల్లి వరకూ... డబల్ రోడ్డు నిర్మాణము.. ఆర్ అండ్ బి శాఖ 1.70 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న పనులను ప్రారంభించారు.. ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ... చాలాకాలం నుండి బాధ గూడెం రోడ్డు... ప్రయాణికులు వాహన చోదకులు తీవ్ర ఇబ్బంది పడ్డారని... ఇప్పుడు బాధగూడెం వరకు రెన్యువల్ బీటీ రోడ్ పూర్తవుతుందని.. తాళ్ల బావి గూడెం ఒకటిన్నర కిలోమీటర్లు కూడా త్వరలోనే... పనులు ప్రారంభిస్తామని అక్కడికి హాజరైన ప్రజలకు తెలియజేశారు... అనంతరం ముషంపల్లి రోడ్డు పనులను ప్రారంభిస్తూ... గత 20 సంవత్సరాలుగా ఈ ప్రాంతాన్ని.. నిర్లక్ష్యం చేశారని... తాను వచ్చాకే... దేవరకొండ రోడ్డు ప్రాంతం అభివృద్ధిలో దూసుకెళ్తుందని... ఇక్కడే బత్తాయి మార్కెట్ ఏర్పాటు చేశామని, ఈ ప్రాంతంలోని ఎస్ఎల్బి సి వద్ద 115 కోట్లతో మెడికల్ కళాశాల సుందరంగా రూపుదిద్దుకుంటుందని.. జూనియర్ కాలేజీ పక్కన రైతు బజార్ ఏర్పాటు చేశామని.. అక్కడే బస్తీ దవాఖానాకు స్థలాన్ని కేటాయించామని... ఇప్పుడు నల్లగొండ మండలంలోని ముషంపల్లి వరకు రోడ్డు ఇరుకుగ ఉండి వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని.. ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉందని , గత పాలకుడు ఈ ప్రాంతం గురించి ఎప్పుడూ పట్టించుకోలేదని... సుమారు 5 కోట్ల రూపాయలు ఖర్చయ్యే రోడ్డు వెడల్పు పనులు ముషంపల్లి వరకు వరకు... పూర్తి చేస్తామని ఈ ప్రాంత వాసుల ఇబ్బందులు తొలగిస్తామని తెలియజేశారు. మరి ఈ పనులన్నీ పూర్తి కావాలంటే కెసిఆర్ ప్రభుత్వమే మళ్ళీ రావాలని, శాసనసభ్యుగా తనకు మళ్ళీ అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాలలో.. మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, సీనియర్ నాయకులు బొర్ర సుధాకర్, దత్త గణేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, కౌన్సిలర్లు జేరిపోతుల అశ్విని భాస్కర్ గౌడ్, మారగోని గణేష్ సింగిల్ విండో చైర్మన్ నాగరత్నం రాజు, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, నల్గొండ మండల పార్టీ అధ్యక్షుడు దేప వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు బకరం వెంకన్న, మండల పార్టీ కార్యదర్శి బడుపుల శంకర్ సర్పంచులు.. అన్నారెడ్డి గూడెం వెంకట్ రెడ్డి, ముషంపల్లి బి వెంకటరెడ్డి, వెలుగు పల్లి ఈ శైలజ లక్ష్మారెడ్డి ..మాజీ కౌన్సిలర్లు ఈరటి బాలరాజు, జయ ప్రకాష్, నాయకులు దొడ్డి రమేష్ కుందూరి ప్రవీణ్ అంజిబాబు వజ్జ శ్రీనివాస్ సయ్యద్ ముదస్సర్ జాన్ రెడ్డి, గోపాల్ రెడ్డి .. తదితరులతో పాటు పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

తెలంగాణ విమోచన అమృత్సవాలు అమరాధామం. పరకాల.

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రివర్యులు గంగాపురం కిషన్ రెడ్డి గారు బైక్ ర్యాలీ

ఆలేరు సమ సమాజం:తెలంగాణ విమోచన అమృత్సవాలు చలో అమరాధామం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రివర్యులు గంగాపురం కిషన్ రెడ్డి గారు ఆలేరు నియోజకవర్గంలో యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి సీనియర్ నాయకులు యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ పల్లెపాటి సత్యనారాయణ గారు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుధా గాని హరి శంకర్ గౌడ్ బిజెపి రాష్ట్ర నాయకులు ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పడాల శ్రీనివాస్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు యాదవ్ ఆలేరు నియోజకవర్గం లో ఉన్న జిల్లా మండల స్థాయి నాయకులు బూతు స్థాయి నాయకులు

అంతర్ రాష్ట్ర దొంగ పై పీడీ యాక్ట్

వరంగల్ సెప్టెంబర్ 20: సమ సమాజం:వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చోరీలకు పాల్పడిన అంతర్ రాష్ట్ర దొంగపై వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ. వి. రంగనాథ్ పిడియాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కడప జిల్లా కు చెందిన అంటగిరి రాజు అలియాస్ నాగరాజ్ కు వరంగల్ పోలీస్ కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వులను మడికొండ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వేణు బుధవారం చర్లపల్లి కారాగారంలో ఖైదీకి అందజేశారు. పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు ఈ సంవత్సరం మార్చ్ మాసంలో తాళం వేసి వున్న చోరీ లకు పాల్పడటం నిందితుడిని మడికొండ పోలీసులు గత నెల పదవ తేదీన అరెస్ట్ చేసి సుమారు ఏడు లక్షల విలువ గల 103 గ్రాముల బంగారు, 824 గ్రాముల వెండి ఆభరణాలు 19 వేల నగదును పోలీసులు స్వాదీనం చేసుకున్నారు.

మున్సిపల్ కార్యాలయంలో వినాయకుడి పూజలు

పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ సుష్మ మహేందర్ రెడ్డిలి

రాజేంద్ర నగర్ సెప్టెంబర్ 20/సమ సమాజం:మున్సిపల్ కార్యాలయంలో వినాయకుడి పూజలు నిర్వహించి మున్సిపల్ వారు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కొలన్ సుష్మ మహేందర్ రెడ్డి , వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ , గౌరవ మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, మరియు మున్సిపల్ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

వర్కాల సూర్యనారాయణకు ఐరావతం అవార్డు

ప్రజలకు మరిన్ని సేవలందిస్తా: వర్కాల సూర్యనారాయణ

VALLURI FOUNDATI
Presenting

ఎల్బీనగర్ సెప్టెంబర్ 20/సమ సమాజం:తాను అందిస్తున్న సేవలను గుర్తించి వల్లూరి ఫౌండేషన్ వారు తనకు ఐరావతం అవార్డును బహూకరించడం సంతోషంగా ఉందని శ్రీశైలంలోని అఖిలభారత భక్త మార్కండేయ నిత్యాన్నదాన సత్రం అధ్యక్షులు వర్కాల సూర్యనారాయణ అన్నారు. వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో వర్కాల సూర్యనారాయణ చేస్తున్న సేవలను గుర్తించి ఆయనకు ఐరావతం అవార్డును అందజేశారు. అవార్డును అందుకున్న అనంతరం వర్కాల సూర్యనారాయణ మీడియాతో మాట్లాడారు. తాను చేస్తున్న సేవలను గుర్తించి వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ వి.ఆర్.శ్రీనివాస్ తనకు ఐరావతం అవార్డును బహూకరించారని, ఈ అవార్డుతో తనపై మరింత బాధ్యత పెరిగిందని తెలిపారు. తనతోపాటు తన స్వగ్రామమైన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల మండలం కోయలగూడెం గ్రామానికి చెందిన వారికి కూడా అవార్డులను అందజేసిన వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ వి.ఆర్.శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు మరిన్ని సేవలు అందించి వారి మన్ననలు పొందేలా పని చేస్తానని ఆయన హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో వర్కాల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాలనీవాసులచే ఎమ్మెల్యే పాదయాత్ర.

ఎల్బీనగర్ సెప్టెంబర్ 20/సమ సమాజం: మార్నింగ్ వాక్ లో భాగంగా ఉదయం 05.00 గంటల నుండి ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కొత్తపేట డివిజన్ పరిధిలోని సత్య నగర్ కాలనీ నందు కాలనీ వాసులచే పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు పలు సమస్యలను సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.దానిలో బాగంగా రోడ్డు నెంబర్ 5,10,11,13,14 నందు ఇంటర్నల్ రోడ్లు వేయాలని,అలాగే నూతన డ్రైన్స్ వేయాలని,నల్ల పోచమ్మ దేవాలయం దగ్గర నూతన రోడ్డు,అలాగే అదనపు మంచినీటి పైప్ లైన్ వ్యవస్థ,హరిహర క్షేత్రం ఎదురుగా ఉన్న పార్క్ నందు వాకింగ్ ట్రాక్,అలాగే పార్క్ నందు లైట్స్,గ్రేవీ యార్డ్ నందు చుట్టుపక్కల హొటల్స్ వారు వ్యర్ధ పదార్థాలు వేయడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే ఓపెన్ స్పేస్ ఉన్న స్థలాలు రక్షించలని కోరారు.కాలనీ నందు ఉన్న కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నందు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు.దానిలో భాగంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా మీరు అడిగిన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే నూతన డ్రైన్స్ మరియు సబ్ రోడ్స్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.అలాగే మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.వాకింగ్ ట్రాక్ నందు కనీస సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే గ్రేవీ యార్డు నందు వ్యర్ధ పదార్థాలు వేయకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యం అని తెలిపారు.నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేస్తూ ఇట్టి నియోజకవర్గన్నీ అన్ని రంగాల్లో ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దడమే తన లక్ష్యం అని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు శ్వేతా రెడ్డి,మహేష్ రెడ్డి,ఉదయ్, విజయ, ఇటికల యాదగిరి,నగేష్,పులికంటి వెంకట్,బట్టు అంజయ్య మరియు కాలనీ అధ్యక్షులు మనోహర్ ప్రసాద్ శుక్ల,మల్లికార్జున రెడ్డి,రమణ,నాగు మరియు పలువురు నాయకులు,మహిళలు,కాలనీ వాసులు పాల్గొన్నారు.

బీజేపీ మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి.

సమ సమాజం: పీఏ పల్లి మండలం: మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి బిజెపి ప్రభుత్వం.ఈ నెల 18 నుండి 22 వరకు జరిగే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలలో ఎస్ సి రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించి బిజెపి మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలంటే డిమాండ్ చేస్తూ. రిలే నిరాహార దీక్షలు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అన్ని జిల్లా మండల కేంద్రాలలో దీక్షలో ఏర్పాటు చేయడం జరిగింది పీఏపల్లి మండలంలో స్థానిక బొడ్రాయి సెంటర్ లో ఎమ్మార్పీఎస్ దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ సహదేవుడు మాదిగ ఆధ్వర్యంలో దీక్ష కార్యక్రమం చేపట్టడం జరిగింది సహదేవుడు మాట్లాడుతూ 29 ఏళ్లుగా వర్గీకరణకు మద్దతు తెలిపే రాజకీయ పార్టీలు ప్రధానమంత్రి లేఖలు రాసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు కార్యక్రమంలో, దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జి మారుపాక గోపాల్ మాదిగ, దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ అంకురి నాగరాజు మాదిగ, పల్లి మండల ఇంచార్జ్ పేర్ల కొండలుమాదిగ , %వీౖాూ% దేవరకొండ మండలం ఇన్చార్జ్ మారేపల్లి యాదగిరి మాదిగ పేర్ల సైదయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులుకలకొండ లింగయ్య మాదిగ బుర్రి రామలింగ మాదిగ పోతం నరేందర్ మాదిగబీసీ సంఘం మండలఅధ్యక్షులుపల్లె సత్యనారాయణ ఎరుకల సంఘం మండల అధ్యక్షుడుకూరాకుల వెంకటయ్య ఎంఆర్పిఎస్ దీక్షలో పాల్గొని మద్దతు ప్రకటించారు

పీఏ పల్లి మండల కేంద్రంలో జెడ్పిటిసి జెడ్పి ఫ్లోర్ లీడర్ అలుగుబెల్లి శోభారాణి 500000/- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.

సమ సమాజం: పీఏపల్లి మండలం: పీఏ పల్లి మండల కేంద్రంలోని జెడ్పిటిసి జెడ్పి ఫ్లోర్ లీడర్ అలుగుబెల్లి శోభారాణి ఏవీ రెడ్డి స్వగృహం నందు 500000/- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. లబ్ధిదారులకు జెడ్పి ఫ్లోర్ లీడర్ అలుగుబెల్లి శోభారాణి ఏవీ రెడ్డి చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. చెక్కులు పొందిన వారి వివరాలు.ధరణి ప్రసాద (పావురాలగట్టు):60000/-రణ్య.%=%(అంగడిపేట):60000/- అనిత డి నేనావత్ తండా 47500/-గుడిపల్లి 45000/- ప్రవీణ్ అజ్మాపురం: 40000/- అనిత టి భీమనపల్లి: 35000/-సూర్య కళ ఎస్ గుడిపల్లి:32500/- చందు ఆర్ కేశంనేనిపల్లి: 35000/- నాగమ్మ కె పెద్ద అడిసర్లపల్లి: 25000/- మదారి గూడెం 18000/- ప్రవీణ్ వి వద్దిపట్ల: 22500/- నాగమణి పి మదారి గూడెం: 15000/-ఆంజనేయులు దుగ్యాల: 30000/- వాసుదేవా రెడ్డి తిరుమలగిరి: 10500/- లింగయ్య సింగరాజుపల్లి: 24000/- సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయక నిధి గతంలో కాంగ్రెస్ పార్టీ వైఎస్ రాజశేఖరరెడ్డి హాయంలో అమలులోకి వచ్చిందని ప్రజలకు మేలు చేసే పథకాలు కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ఈ పథకాన్ని అందరు ఉపయోగించుకోవాలని ఆమె అన్నారు.కార్యక్రమంలో పిఎపల్లి అభివృద్ధి ప్రదాత బడుగు ప్రజల బందువు మన జన హృదయ నేత టైగర్ ఏవి రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి ఎంపీటీసీలు మధుసూదన్ రెడ్డి నారాయణ సర్పంచులు ఆంజనేయులు, వెంకట్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తానిషా నాయక్, ధర్మారెడ్డి రాంరెడ్డి, ఘణపురం శంకర్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆమటీ శివ, ఉప సర్పంచ్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకనబోయిన శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆడేపు సతీష్ మాజీ సర్పంచ్ పాండు నాయక్ కుంభం కిరణ్ కుమార్,నాగేష్,శ్రీను, చిన్నా,రాంబాబు,హారి,శివ, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతకు చిహ్నం గణనాథుని పూజలు - వడ్త్య దేవేందర్ నాయక్ .

దేవరకొండ ప్రతినిధి సమ సమాజం:: దేవరకొండ పట్టణం వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన గణనాథున్ని మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, యంపీపి జాని యాదవ్,తో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ అర్చకులు స్వామివారికి హారతి సమర్పించి అతిథులకు తీర్థ ప్రసాదాలు ఇచ్చి ఆశీర్వదించారు. అనంతరం దేవేందర్ నాయక్ మాట్లాడుతూ తెల్లవారుజాము నుండి సాయంత్రం వరకు తారతమ్యాలు లేకుండా అన్ని వయస్సుల వారు ఒకచోటికి చేరి భక్తి భావంతో గణనాథుని పూజలు నిర్వహించడం వల్ల మన దేవరకొండ 'దేవతల కొండై' భక్తితో తరించిపోయిందని అభివర్ణించారు. నవరాత్రి ఉత్సవాలు ఐక్యతకు చిహ్నంగా నిలుస్తాయని ఆయన అన్నారు. నవరాత్రుల సమగ్ర స్వభావం వివిధ నేపథ్యాలు కలిగిన ప్రజలు అనేక జీవిత రంగాల నుంచి ఒకచోట చేరి సమిష్టిగా వేడుకలు నిర్వహించుకోవడంలో ఆందరు ఒకటేనన్న భావనను వ్యాప్తి చేస్తాయని ఆయన తెలిపారు. వసుదైక కుటుంబన్నీ ఆవస్కరించే మన భారతీయ సంస్కృతి స్ఫూర్తి నేడు గణపతి పూజలతో దేశ హద్దులు దాటిందని తెలిపారు. కార్యక్రమంలో ఆయనతో పాటు ప్రముఖ వ్యాపారులు పానుగంటి మల్లయ్య, చిడల్ల వేంకటేశ్వర్లు, కాసారం సర్పంచ్ లక్ష్మీ శ్రీ యాదయ్య, అంబటోని గూడెం సర్పంచ్ అంజయ్య, అంబటోని గూడెం బీఆర్ఎస్ పార్టీ నాయకులు జంగయ్య, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

చిన్నరేవల్లే దశ దిశ మారింది. - ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి.

గ్రామ పంచాయతీ భవనం తో పాటు రూ.80లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం: జడ్చర్ల శాసన సభ్యులు లక్ష్మారెడ్డి.

బాలానగర్ సమ సమాజం: బాలానగర్ మండలం చిన్నరేవల్లే, పోచమ్మగడ్డ తండా, పెద్దచెల్క తండాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గారు పాల్గొన్నారు. పెద్దచెల్క తండాలో సీసీ రోడ్డు, చిన్నరేవల్లిలో 20.00 లక్షలతో నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రం భవనం,10.00 లక్షలతో బీసీ కాలనీలో సీసీ రోడ్డు, రూ.25 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనం, రూ.2.48 లక్షలతో రచ్చబండ గ్రామసభ వేదిక, రూ.33 లక్షలతో మండల పరిషత్ ఉన్నత పాఠశాల భవనంతో పాటు తెలంగాణ క్రీడ ప్రాంగణాన్ని ఎమ్మెల్యే లాక్ష్మారెడ్డి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా చిన్నరేవల్లి గ్రామంలో అభివృద్ధి పనులు చేసుకున్నామన్నారు. 2014 ముందు గ్రామానికి వచ్చినప్పుడు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. సాగు, తాగు నీటికి ప్రజలు గోస పడకూడదని ఇంటింటికి సురక్షితమైన తాగు నీరు అందిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ రెండు వందల పెన్షన్ ఇస్తే తెలంగాణ ప్రభుత్వం రెండువేల పెన్షన్ ఇస్తూ ఆసరాగా నిలుస్తుందన్నారు.. ఒకప్పుడు కరువుతో అల్లాడిన గ్రామాలు ఇప్పుడు సంబరాలు చేసుకుంటున్నాయని, బొడ్రాయి పండగ చేసుకుంటూ ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ వాళ్ళు ఆచరణకు నోచుకోలేని హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఒకప్పుడు ప్రయాణికులు బాలానగర్ నుంచి చిన్నరేవల్లే కు రూ. 56.00 కోట్ల నిధులతో డబల్ రోడ్డు మంజూరు చేసుకున్నామని త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని స్పష్టం చేశారు.

వినాయకుడి పూజ కార్యక్రమాలలో పాల్గొన్న బండి రమేష్.

సెప్టెంబర్ 20, (శేర్లింగంపల్లి ఇన్చార్జి) సమ సమాజం:: శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ గణేష్ పూజ కార్యక్రమలలో పాల్గొన్నారు. నియోజకవర్గంలోనీ ఆల్విన్ డివిజన్, వివేకానంద నగర్ డివిజన్ లోని పలు కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద ప్రత్యేక పూజాలు నిర్వహించారు. ఈ సందర్బంగా బండి రమేష్ మాట్లాడుతూ , సాధారణంగా చతుర్థి తిథిని బట్టి పండుగ తేదీని నిర్ణయిస్తారని, ఈ ఉత్సవం భాద్రపద మధ్యహనా పూర్వాబద్ధ సమయంలో జరుగుతుందని, చతుర్థి తిథి ముందు రోజు రాత్రి ప్రారంభమై మరుసటి రోజు ఉదయానికి ముగిస్తే, మరుసటి రోజు వినాయక చతుర్థిగా జరుపుకుంటారని ప్రతిష్ఠాపన కార్యక్రమంలో , ఒక పూజారి వినాయకుడిని అతిథిలా ఆహ్వానించడానికి ప్రాణ ప్రతిష్ఠ చేస్తాడన్నారు. తర్వాత ఈ సమయంలో కొబ్బరి, బెల్లం , మోదకాలు , దుర్వ గడ్డి , ఎర్ర మందార పూలు విగ్రహానికి అర్పిస్తారు ,స్నేహితులు, కుటుంబ సభ్యులతో సాధారణంగా ఉదయం, సాయంత్రం హారతి నిర్వహిస్తారని అన్నారు . ఈ కార్యక్రమంలో సిల్వర్ మనీష్ సాయి, అనిల్, అఖిల్, శ్రీకాంత్, శంకర్, నీకేల్, భరత్, ఈస్ట్ సాయి కాలనీ ప్రెసిడెంట్ కె ప్రకేష్, శోధ్య వర్ధన్, సతీష్, రమేష్,అఖిల్, ఎలాష్, దినేష్ బాబు, సాయి,లక్ష్మి, ప్రసాద్, శరత్, విగేష్, వాసు,శ్రీను, నందన్, మహేష్,ప్రదీప్, చిన్న, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

యూత్ క్యాన్ లీడ్ ఫౌండేషన్, రఘునాథ్ ట్రస్ట్ ద్వారా పేద పిల్లలకు బ్యాగ్ లు పంపిణి.

20, (శేర్లింగంపల్లి ఇన్చారిసమ సమాజం: శేరిలింగంపల్లి: ఖానామేట్, ఇజ్జత్ నగర్ లల్లో ఉన్న ప్రభుత్వ మండల ప్రాథమిక పాఠశాలాల్లో చిన్నారులకు బుధవారం యూత్ క్యాన్ లీడ్, రఘునాథ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బ్యాగ్స్ అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అయన మాట్లాడుతూ, యూత్ క్యాన్ లీడ్ ద్వారా విద్యార్థులకు బ్యాగులు, చిరు వ్యాపారులకు గొడుగులు, ఆటో డ్రైవర్ల కు ఉచితంగా హెల్త్ కార్డ్స్ ఏర్పాటు చేశామన్నారు. పేదలకు సేవ చేస్తే దేవుడి అనుగ్రహం ఉంటుందని చెప్పారు. సంపాదనలో కొంత మొత్తాన్ని పేదలకు ఖర్చు చేయాలని సూచించారు. ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని రెండు కాలనీ వాసులు రఘునాథ్ యాదవ్ టీం బృందంను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భరత్, రాజేష్, గంగల పవన్, కుమార్, అఖిల్, కొండా గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన వి.గంగాధర్ రెడ్డి .

(శేర్లింగంపల్లి ఇన్చార్జి) :సమ సమాజం: శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ నల్లగండ్ల గ్రామం లో ఇరవై లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నిర్ణీత సమయంలో సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ ఆదేశించారు. వర్షపు నీరు,మురుగు నీరు, ఎక్కడ కూడా నిలవకుండా చూస్తామని అన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆదేశించారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ, డివిజన్ పరిధిలో ప్రతి కాలనీ,బస్తీలో ప్రజలకు మెరుగైన మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్ని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి నల్లగండ్ల గ్రామం వాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏఈ. సునీల్, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మన్ సీనియర్ నాయకులు గిరి, చందు, కాలనీ వాసులు, స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే (ఐజేయు)జిల్లా సహాయ కార్యదర్శిగా పి .లక్ష్మీకాంత్ నియామకం.

నల్గొండ స్రేమ సమాజం: టియుడబ్ల్యూజే(ఐజేయు) నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శిగా పి .లక్ష్మీకాంత్ (ప్రస్తుతం ఆంధ్రజ్యోతి రిపోర్టర్ ఘట్టుప్పల్ మండకంలో పనిచేస్తున్నారు) ను నియమిస్తూ బుధవారం సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గార్ల పాటీ కృష్ణారెడ్డి, మారబోయిన మధుసూదన్ లు ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం నల్లగొండలో జరిగిన సమావేశంలో ఈ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి.లక్ష్మి కాంత్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు.నా ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్ష ,కార్యదర్శిల కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ నలగొండ జిల్లా శాఖ అధ్యక్షుడు పులిమామిడి మహేందర్రెడ్డి, ఎలక్ట్రాన్ మీడియా జిల్లా అధ్యక్షుడు దొటి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్.

(శేరిలింగంపల్లి ఇన్చార్జి) :సమ సమాజం: శేరిలింగంపల్లి: 124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఖాజా నగర్ లో పది లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను డివిజన్ కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డు మీద నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో సీసీ రోడ్డు నిర్మించాలని సంబంధిత అధికారులకు మరియు కాంట్రాక్టర్ కు తెలియచేసారు. అలాగే రోడ్డుకు ఇరువైపులా చెట్లు పెట్టి కాలనీని సుందరంగా తీర్చిదిద్దుకోవాలని కాలనీ ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, కైసర్, ఎండి.సుల్తాన్, అబ్దుల్ సలామ్, ఎండి.మహమూద్, గౌస్, ఇస్మాయిల్, ఫిరోజ్, షఫీ, ఏఈ. శ్రావణి, వర్క్ ఇస్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in